సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

గంగాపూర్ పీహెచ్‌సీలో వైద్యులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

జడ్చర్ల, ఆగస్టు 23: మండలంలోని గంగాపూర్‌లో మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి సందర్శించారు. ఇన్‌వార్డు, ఫార్మసి, ల్యాబ్‌లను పరిశీలించారు. అలాగే దవాఖానకు వచ్చిన రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉంచాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యం అందించాలన్నారు. ఈ సందర్భంగా దవాఖాన ఆవరణలో మొక్కలు నాటి నీళ్లుపోశారు.

పాతపెన్షన్ పునరుద్ధరించాలి

తెలంగాణ కూడలిలో ఆందోళన, నిరసన కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఆగస్టు 23: కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానం వెంటనే పునరుద్ధరించాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ కూడలిలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో నిరసన, ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నో ఉద్యమాలు, యాత్రలు, ర్యాలీలు చేసి ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యూటీ సాధించుకున్నారన్నారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా సెప్టెంబర్1 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యం.చంద్రకాంత్, మల్లేశ్, కార్తీక్, కృష్ణకుమార్‌గౌడ్, రాజేశ్, వెంకటేశ్, గోవర్ధన్ పాల్గొన్నారు.

ప్రతివీధిలో విద్యుత్ వెలుగులు

మాట్లాడుతున్న చైర్మన్ ఆనంద్‌గౌడ్.

- **మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్**

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఆగస్టు 23: మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధిలో విద్యుద్దీపాలు వెలిగేలా ఏర్పాట్లు చేయడంతో పాటు పటిష్ట పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ సూచించారు. శుక్రవారం మున్సిపాలిటీలోని సమావేశ మందిరంలో కమిషనర్ మహేశ్వర్‌రెడ్డితో కలిసి డిప్యూటీ ఈఈ, ఎంఈ, ఏఈలు, మున్సిపల్ విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వార్డులు, వీధులు, ప్రాంతాల్లో అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా వీధిదీపాలు మరమ్మతుకు గురైనట్లు సమాచారం వస్తే సాధ్యమైనంత వేగంగా పరిష్కరించాలన్నారు. మీ పరిధిలో సాధ్యంకాని సమస్యలుంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

41వ వార్డులో పర్యటించిన చైర్మన్

మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ షాసాబ్‌గుట్ట 41వ వార్డులో శుక్రవారం పర్యటించి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పరిశీలించారు. నాణ్యత లోపం లేకుండా పనులు కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిల్ అంజద్‌అలీ, కుమార్‌గౌడ్, గోటూరి రాజు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- **డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి**

ఊట్కూర్, ఆగస్టు 23: సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సౌభాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని అవుసలోనిపల్లిని సందర్శించి వైద్యసిబ్బంది, గ్రామస్తులకు సూచనలు చేశారు. రెండ్రోజుల క్రితం డెంగ్యూ వాధికి గురైన ప్యాట లాల్‌కృష్ణ కుటుంబాన్ని సందర్శించి, కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా మురుగు నీటి గుంటల్లో క్లోరినేషన్ చేయించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో పులిమామిడి పీహెచ్‌సీ వైద్యుడు నరేందర్, సూపర్‌వైజర్ సురేష్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Chapali Bhaskar S/o Chapali Shivanna, age 35 years, Occ: Bussines, R/o H.No.9-37, Utkoor Vil., & Mndl., Narayanpet Dist. **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీసులో గాని లేదా మా క్లయింట్ ఆఫీసులో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The residential plot bearing plot No.49 admeasuring 150 Sq. Yrds., out of Sy.No.237, situated at Danthanpally Village Shivara of Utkoor Mandal, Narayanpet Dist. which is bounded as under: **East:** Plot No.38, **West:** 15Ft. wide road, **North:** Plot No.50, **South:** Plot No.48.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

పోరాట ఉద్యమస్ఫూర్తితో ముందుకెళ్దాం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 23: పీడీఎస్‌యూ 50సంవత్సరాల పోరాట ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుదామని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పీడీఎస్‌యూ 50 వసంతాల పోరాటాన్ని సమీక్షించుకుందాం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం, నాయకులు రాకేష్, చెన్న కేశవతదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **MOHAMMAD ADIL AHMED** S/o **MOHAMMED MAQBOOL AHMED**, R/o H.No.1-1-81/D/4, Mothinagar, Near Mothi Masjid, Mahabubnagar District - 509001, Telangana State, here by declare that I have changed my name from **MOHEMMAD ADIL AHMED** (old name) to **MOHAMMAD ADIL AHMED** S/o **MOHAMMAD MAQBOOL AHMED** (new name).

PLOT FOR SALE
★జడ్చర్ల టౌన్‌లో @ DTCP, RERA అప్రూవ్డ్ వెంచర్‌లో వెంటనే ఇళ్ళు కట్టుకోవడానికి అనువైన ప్లాట్స్, సీసీ రోడ్స్, బ్యాంక్ లోన్‌తో కలవు. 6309977999
NT- 40

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

విద్యార్థుల్లో ఆంగ్ల భయం తొలగించాలి

- **స్టూడెంట్స్ ఆంగ్లంలో మాట్లాడడమే పనితీరుకు ప్రామాణికం**
- **ఆంగ్ల భాషా సామర్థ్యాలు మరింత మెరుగవ్వాలి**
- **నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్**

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, ఆగస్టు 23:విద్యార్థుల్లో ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించి వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో యంగ్ ఆరేటర్ క్లబ్స్ నిర్వహణపై ఇస్తున్న రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను, కృత్యాలను తరగతి గదులలో అమలు పరచాలన్నారు. ఆంగ్ల మాధ్యమం కేవలం పాఠశాల బోర్డులలో పరిమితం కాకూడదని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థి మార్కులతో సంబంధం లేకుండా ఆంగ్లంలో మాట్లాడడమే మన పనితీరుకు ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. గత విద్యా సంవత్సరంలో అమలుపరచిన ఫోన్సిక్ ద్వారా ప్రాథమిక స్థాయిలో గణనీయమైన మార్పు ఉందన్నారు. విద్యార్థులు ఆంగ్లంలో తప్పులు లేకుండా చదవడం ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేశారని చెప్పడానికి నిదర్శనమన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతి తరగతి విద్యార్థులలో ఆంగ్ల భాషా సామర్థ్యాలు మెరుగవ్వాలని, అందుకోసం నిర్ణీత లక్ష్యం ఆధారంగా ప్రణాళికలు అమలు పరచాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల, డీఈవో అబ్దుల్ ఘనీ, ఏఎమ్‌వో విద్యాసాగర్, ఏఎస్‌వో శ్రీనివాస్, భారత్ దేఖో, అలోకిత్ మంత్ర, శిక్ష లోకం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

కొండాపూర్‌లో విద్యార్థుల చంద్రయాన్ ప్రదర్శన

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఆగస్టు 23: తిరుమలహిల్స్‌లోని మౌంట్‌బాసిల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఎంవో శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి (డీఎస్‌వో) బి.శ్రీనివాస్ హాజరై విద్యార్థులకు పలుసూచనలు చేశారు. అనంతరం ఛార్ట్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. ఉత్తమంగా తీర్చిదిద్దిన విద్యార్థులను, గైడ్ టీచర్లను పాఠశాల చైర్మన్ చంద్రకళా వెంకటయ్య, డైరెక్టర్ సుశాంత్, కృష్ణ, శిరీష, ప్రవీణ, పూజిత మోహన్‌రెడ్డి తదితరులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సోమశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ సౌమ్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పరిశోధనలతో ఖ్యాతిని ఇనుమడింపజేయాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 23: సీఎస్ ఐఆర్, జేఆర్‌ఎఫ్‌లో అర్హత సాధించడం ద్వారా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పరిశోధనలు చేయవచ్చని పాలమూరు విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్, భౌతికశాస్త్ర విభాగాధిపతి డా.కె. ప్రవీణ అన్నారు. భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులను పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమాల్లో డా.శ్రీనివాసులు, చెన్నయ్య, కె.రవికుమార్ పాల్గొన్నారు.

నారాయణపేటలో ..

నారాయణపేటరూరల్, ఆగస్టు 23: మండలంలోని జాజాపూర్, కొల్లంపల్లి, కోటకొండ తదితర గ్రామాల పాఠశాలల్లో శుక్రవారం అంతరిక్షదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విజేతలకు జీహెచ్‌ఎం భారతి, భానుప్రకాశ్ బహుమతులు అందజేశారు.

మరికల్‌లో..

మరికల్, ఆగస్టు 23: అంతరిక్ష దినోత్సవాన్ని శుక్రవారం మండలంలోని తీలేరు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతుల అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అనురాధ, ఉపాధ్యాయులు రాములుగౌడ్ పాల్గొన్నారు.

ధన్వాడలో...

మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల, గున్ముక్ల ఉన్నత పాఠశాలల్లో అంతరిక్ష దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్రిన్సిపాల్ రాజరాం సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబ్య నాయక్, రాజాశ్రీనాథ్, సంతోష్, శ్రీధర్, అనిల్‌సింగ్, తిమ్మప్ప, వెంకటేశ్ పాల్గొన్నారు.

జాజాపూర్‌లో చంద్రయాన్ ఆకారంలో విద్యార్థులు

మహబూబ్‌నగర్ మౌంట్‌బేసిల్‌లో తిలకిస్తున్న ఏఎంవో, డీఎస్‌వో తదితరులు

కొండ్రోనిపల్లిలో చిరుత సంచారం

ధన్వాడ, ఆగస్టు 23: మండలంలోని కొండ్రోనిపల్లిలో వారం రోజులుగా చిరుత సంచరించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. గురువారం రాత్రి చిరుత దాడిలో రెండు కుక్కలు మృతి చెందాయని, వారంక్రితం చిరుత దాడిలో లేగ దూడ మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. చిరుత సంచరిస్తున్న ఆనవాళ్లు ఉండడంతో అటవీ శాఖ అధికారులకు తెలిపినా వారు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి చిరుత దాడి నుంచి గ్రామస్తులను, పశువులను కాపాడాలని కోరుతున్నారు.

వ్యక్తి అదృశ్యం : కేసు నమోదు

జడ్చర్ల, ఆగస్టు 23: జడ్చర్ల మున్సిపాలిటీలోని మాధవరావు కాంపౌండ్‌కు చెందిన వంగూరు రాజు(37), ఆరునెలలుగా కనిపించడం లేదని రాజుతండ్రి వంగూరులక్ష్మయ్య శుక్రవారం ఫిర్యాదు చేశారని ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. రాజుకు పదేండ్లకిందట ఖిల్లాఘనపురానికి చెందిన సరితతో వివాహమైంది. అనంతరం భార్యాభర్తలిద్దరూ బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లారు. 2022వ సంవత్సరంలో కొడుకు, కోడలు ఇద్దరు సంసారం విషయంలో గొడవపడి రాజు జడ్చర్లకు వచ్చాడు. కొన్నిరోజులు జడ్చర్లలో పనిచేసుకుని బతికేవాడు. ఆరునెలల కిందట రాజు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. తిరిగి రాలేదు. ఫోన్‌చేసినా కలవక పోవడంతో వెతికినా ఆచూకీ లభించలేదు. ఇప్పటివరకు కూడా రాకపోవడంతో శుక్రవారం జడ్చర్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసునమోదు చేశామని తెలిపారు.

కారును ఢీకొట్టిన లారీ.. మహిళకు గాయాలు

బాలానగర్, ఆగస్టు 23: జాతీయ రహదారిపై రాజాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రంగారెడ్డిగూడ వద్ద శుక్రవారం ఉదయం ఓ కారును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. హైదరాబాద్ నాగోల్ పరిధిలోని మల్లన్నగుట్ట, జైపూర్ కాలనీకి చెందిన రామచంద్రారెడ్డి కారులో హైదరాబాద్ వెళ్తుండగా రంగారెడ్డిగూడ సమీపంలో వెనకే వస్తున్న లారీ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ధ్వంసం కాగా, అందులో ప్రయాణిస్తున్న నర్సమ్మకు గాయాలయ్యాయి. కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.రవి తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కేసును విచారించిన డీఎస్పీ

మాగనూరు, ఆగస్టు 23: కృష్ణ పోలీస్ స్టేషన్‌లో ఈనెల 19న ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు కాగా, విచారణలో భాగంగా శుక్రవారం సాయంత్రం డీఎస్పీ లింగయ్య కృష్ణ మండలంలోని ముడుమల్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులు, బాధితులతో మాట్లాడారు. ఎస్సై నవీద్, సిబ్బంది ఉన్నారు.

వసతి గృహం పరిశీలన

భూత్పూర్, ఆగస్టు 23 : కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలోని జిప్సీ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్ వసతిగృహ పరిధిలోని పరిసరాలను, విద్యార్థులకు సంబంధించిన మరుగుదొడ్లను, ఆహార పదార్థాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలగాలి

రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట ఎస్పీ యోగేశ్ గౌతమ్

ఊట్కూర్,(నర్వ) ఆగస్టు 23: పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలగాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. శుక్రవారం నర్వ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని చెప్పారు. ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికతో విని పరిష్కరించాలని సూచించారు. ప్రతిరోజు ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి.. ఎలాంటి ఫిర్యాదులు అందుతున్నాయి. ఏ విధంగా పరిష్కరిస్తున్నారనే విషయమై స్టేషన్ రిసెప్షన్ అధికారి, మహిళా కానిస్టేబుల్ దేవిని అడిగి తెలుసుకున్నారు. బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి ఘటనా స్థలానికి చేరుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీలు జరుగకుండా నిరంతరం నిఘా ఉంచాలని, వాహన తనిఖీలు చేయాలన్నారు. పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాల్లో విధిగా పర్యటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై కుర్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన గురుకులంలో పోలీసు కళాజాత

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 23:తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాల (టీటీడబ్ల్యూఆర్‌డీసీ)లో శుక్రవారం సురక్ష పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు సైబర్ నేరాలు, మోసపూరిత ప్రకటనలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, బాలికలు, మహిళలకు రక్షణ చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, నియంత్రణ, జాగ్రత్తలు, చరవాణి వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో మహబూబ్‌నగర్ రూరల్ ఏఎస్సై వెంకటప్రసాద్, కళాజాతబృందం సభ్యులు డి.రాములు, బి.జగదీశ్, కె.శ్రీనివాసులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న పోలీసు కళాబృందం

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

ఎమ్మెల్యే యెన్నంకు జ్ఞాపికను అందజేస్తున్న సభ్యులు

మహబూబ్‌నగర్, ఆగస్టు 23: మండలంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నంశ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. శుక్రవారం తనక్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తాసీల్దార్ సుందర్‌రాజ్, నయాబ్ తాసీల్దార్ సువర్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఆగస్టు 23: చిరుధాన్యాలతో ఆరోగ్యంగా ఉండవచ్చని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్‌ప్రతిష్టాన్, జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల24న ప్రకృతి ఆరోగ్యం– అవగాహన సదస్సుకు ఎమ్మెల్యేను శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో వై.ప్రభాకర్, ఎన్.ప్రభాకర్ పాల్గొన్నారు.

చెరువు నిండె.. అలుగు పారె



బూరెడ్డిపల్లి సమీపంలో నిండిన చెరువు

లింగంపేట వద్ద దుందుబీ వాగుపై అలుగుపారుతున్న చెక్‌డ్యాం

జడ్చర్ల, ఆగస్టు 23: వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు జడ్చర్ల మండలంలోని చెరువులు నిండుతుండగా, దుందుబీ వాగులోని చెక్‌డ్యాంలు అలుగుపారుతున్నాయి. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మరింత నీరు చేరింది. చెరువులు, కుంటలు నిండి, చెక్‌డ్యాంలు అలుగు పారుతుండటం తో భూగర్భజలాలు పెరుగుతున్నాయని, బోరుబావులకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా తాటిచెట్టు మైసమ్మ బోనాలు

మైసమ్మకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

జడ్చర్ల, ఆగస్టు 23: జడ్చర్ల మున్సిపాలిటీలోని తాటిచెట్టు మైసమ్మకు శుక్రవారం పట్టణ ప్రజలు బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు బోనాలతో వచ్చి అమ్మవారి ఆలయంచుట్టూ ప్రదక్షిణలు చేసి బోనం సమర్పించి, నైవేద్యం పెట్టారు. ఈ ఉత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎర్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో బోనాలు

బాలానగర్, ఆగస్టు 23: మండలంలోని పెద్దాయపల్లి, వీరన్నపల్లి, నేరళ్లపల్లి గ్రామాల్లో శుక్రవారం బోనాల పండుగ నిర్వహించారు. ఏటా శ్రావణ మాసంలో నిర్వహించే బోనాల వేడుకల్లో భాగంగా మహిళలు గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. పెద్దాయపల్లిలో పోచమ్మ దేవతకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

ఊట్కూర్, ఆగస్టు 23: విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించి బియ్యం, నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీటీ కాళప్ప, హెచ్‌ఎంలు కుసుమ, మాధవి పాల్గొన్నారు.

మూడు రోజులకే 1100 ఫిర్యాదులు

మాగనూరు, ఆగస్టు 23: మూడు రోజులకే మాగనూరు, కృష్ణ మండలాల నుంచి దాదాపు 1100 రుణమాఫీ ఫిర్యాదులు అందాయని వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ తెలిపారు. వీటిలో రూ.2లక్షలకు పైగా రుణమాఫీ కానివారి దరఖాస్తులు 50శాతం ఉన్నాయని తెలిపారు.

పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

బాలానగర్, ఆగస్టు 23: ఈడాది నవంబర్–17న జాతీయ స్థాయిలో నిర్వహించనున్న న్యాస్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఏఎంవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన బాలానగర్ మండల కేంద్రంలోని బాలికల గురుకులాన్ని పరిశీలించారు. న్యాస్ పరీక్షకు సంబంధించి ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు చేశారు.

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన

మరికల్, ఆగస్టు 23: ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ల కోసం 2020లో చేసిన దరఖాస్తులను శుక్రవారం అధికారులు పరిశీలించారు. దరఖాస్తులో చూపిన ప్లాట్‌లవద్ద అధికారులు విచారణచేసి హద్దులు చూసివాటిని రెగ్యులరైజ్ చేస్తున్నట్లు ఆర్ఐశ్రీశైలం తెలిపారు.

నిధులు మంజూరు చేయాలి

ధన్వాడ, ఆగస్టు 23: మండలంలోని కంసాన్‌పల్లీ, ఎంనోనిపల్లి గ్రామాల మధ్య వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టాలని బీఆర్ఎస్ మండల నాయకులు, గున్ముక్ల మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు గ్రామల మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని, వంతెన లేక రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు.

మెనూప్రకారం భోజనం అందించాలి

దేవరకద్ర, ఆగస్టు 23 : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తాసీల్దార్ శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం జెడ్పీఉన్నత అధికారుల ఆదేశానుసారం మండలంలోని డోకూర్ సమీపంలోని కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేశారు. వంటగదిలో కూరగాయలు, బియ్యం తదితర వస్తువులను పరిశీలించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీత, ఏపీవో వెంకటేశ్, ఆర్ఐ శరత్‌నాయక్ తదితరులు పా